భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 42.0
కనిష్ఠం : 21.0

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6:27 (శని)
సహరి : 4:32 (ఆది)

రైతులను ఆదుకుంటాం





నరసాపురం, పాలకొల్లు ప్రజాగళం సభల్లో చంద్రబాబు

యువత వ్యక్తిగత నైపుణ్యం పెంచుకోవాలి.. పాలకొల్లులో ఐటీ పార్కు.. టీడీపీ కార్యకర్తల రుణం తీర్చుకుంటాం

భీమవరం/నరసాపురం/పాలకొల్లు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): 'అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. పార్టీ కార్యకర్తలు జెండాలు మోశారు. పొత్తులో మిత్రపక్షాలకు సీటు ఇచ్చినా జెండాను వీడలేదు. ఇలాంటి కార్యకర్తలకు, నాయకుల సేవలను మర్చిపోను. వీరికి గుర్తింపునిచ్చే బాధ్యత నాది' అంటూ చంద్రబాబు శుక్రవారం నరసాపురం, పాలకొల్లులో జరిగిన ప్రజాగళం సభల్లో మాట్లాడారు. ఈ సభలకు జనం వేలాదిగా తరలివచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో సభా ప్రాంగణాలు కిక్కిరిపోయాయి. నరసాపురంలో ఎండను సైతం లెక్క చేయకుండా చంద్రబాబు కోసం మహిళలు నిరీక్షించారు. పసుపు చీరలు ధరించి, జెండాలు చేతబట్టి వేదిక వద్దకు వచ్చారు. చంద్రబాబును చూడగానే యువత, మహిళలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. స్థానిక సమస్యలను చంద్రబాబు ప్రస్తావించారు. ఆగస్టులో టిడ్కో ఇళ్లల్లో గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాలకొల్లు సభకు జనం వేలాదిగా తరలిరావడంతో చంద్రబాబు ఎంతో ఉత్తేజం, ఉత్సాహంతో ప్రసంగించారు. మహిళలకు, యువతకు, చిన్నారులకు అభివాదం చెప్పి చిరునవ్వులు చిందించారు.

పాలకొల్లు సభ నిర్ణీత సమయానికంటే గంట ఆలస్యంగా చంద్రబాబు సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వేలాది సంఖ్యలో మహిళలు యువకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు నాలుగు గంటలు సమయం వేచి ఉన్నారు. సభలో నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజుకు చంద్రబాబు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఐదేళ్లుగా జగన్ సైకో పాలనలో రఘురామను ఎన్ని ఇబ్బందులకు గురిచేశారో గమనిస్తే ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని అనిపిస్తుందన్నారు. ఒక ఎంపీని చిత్రహింసలకు గురిచేసి తన పార్లమెంట్ నియోజకవర్గంలోకి రాకుండా జగన్ అడ్డు పడ్డాడని దుయ్యబట్టారు. న్యాయం కోసం పోరాడితే.. గట్టిగా మాట్లాడితే పోలీసులను, సీబీసీఐడీని ఉసిగొల్పి ఆస్తులను ధ్వంసం చేసి అరెస్టు చేయడం ఇవే సైకో జగన్‌కు తెలుసని బాబు విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కోసమే మూడు పార్టీలు కలవడం జరిగిందని బాబు చెప్పారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో రెండు బటన్‌లు నొక్కాలని సైకిల్, కమలం గుర్తులకు ఓటు వేయాలి. మా దృష్టిలో రాజకీయం అంటే సేవ, ఆదే జగన్ దృష్టిలో అరాచకం, దోచుకోవడం' అని మండిపడ్డారు. ఆర్య వైశ్యులు ఉదార స్వభావులు. దాతృత్వంలో ముందుగా ఉంటారని అభివర్ణించారు. రైతులకు కౌలు రైతులకు, కూలీలకు న్యాయం చేస్తాం. రైతు కూలీల అభివృద్ధికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ దూసుకుపోతోంది. దీనికి దీటుగా నేటి యువత ఏదో సంపత్తిని పెంచుకోవాలి. ఇందుకు అవసరమైతే పాలకొల్లులోనే ఐటీ పార్కును ఏర్పాటు చేస్తామని హర్షధ్వానాల మధ్య బాబు హామీ ఇచ్చారు. మా హయాంలో పోలవరం 70 శాతం పూర్తి చేస్తే అనంతరం గోదావరిలో కలిపేశారు. వలంటీర్లు రాజీనామాలు చేయొద్దని, మళ్లీ ఉద్యోగాలు రావు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో మాల మాదిగలకు ఒక్కొక్కటి చొప్పున ఎమ్మెల్సీలు ఇస్తామని హామీ ఇచ్చారు.

- ఐదేళ్లుగా జగన్ సైకో పాలనతో అన్నీ ఇబ్బందులే..
- ఎంపీ రఘురామను చిత్రహింసలకు గురిచేశారు
- నాకు రాజకీయమంటే సేవ.. జగన్‌కు అరాచకం, దోపిడీ
- గోదావరి జిల్లాల్లో మాల, మాదిగలకు ఎమ్మెల్సీలు ఇస్తాం
- ముదునూరి మహాముదురు.. ఇసుకలో కోట్లు దోచేశాడు
- ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి


నరసాపురం సభకు తరలివచ్చిన జనం


నరసాపురంలో హెలీకాప్టర్ దిగుతున్న చంద్రబాబు

బీడుగా మార్చారు. మా హయాంలో ఆక్వా రంగాన్ని దేశంలోనే నెంబర్‌గా నిలిపాం. నేడు ఈ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుల కష్టాన్ని పట్టించుకునే నాధుడే లేడు. పేరుకే సబ్సిడీ కరెంట్. యూనిట్‌కు రూ.4.50 పైసలు దోచేస్తున్నాడు. మేం అధికారంలోకి రాగానే అందరికి రూపాయిన్నరకే అందజేస్తాం. మహిళలకు స్వయం ఉపాధిని కల్పించింది టీడీపీ. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశాం. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం. ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం. పెళ్లి కానుక అమలు చేస్తాం. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాం. ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు చొప్పున ఏటా చెల్లిస్తాం. చంద్రబాబు మహిళలకు హామీల వర్షం కురిపించాడు.


పాలకొల్లు సభలో బాబుకు బాలుడి విజయచిహ్నం

పాలకొల్లులో భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో ఎంపీ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు నిమ్మల, మంతెన

> జాబు రావాలంటే ఎన్డీఏ రావాలి. గంజాయ్ కావాలంటే జగన్ రావాలి. గంజాయ్ పోవాలంటే జగన్ పోవాలి. జగన్ వంటి దుర్మార్గుడు పంపించే అవినీతి డబ్బుకు ఆశ పడవద్దు. మీకు పని చేసే నిమ్మల వంటి సేవకుడిని ఎన్నుకోండి.
> - చంద్రబాబు

నరసాపురం సభలో చంద్రబాబు అన్నారు. నరసాపు రంలో మాట్లాడి చాలా కాలమైంది. మీ అభిమానం ఏమి తగ్గలేదు. దీన్ని నేను మరిచిపోను. ఈ పట్టణాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. అధికారంలోకి రాగానే రక్షిత మంచినీటి పథకాలు నిర్మించి ప్రతి ఇంటికి కుళాయి ఇస్తా. పట్టణంలో అండర్ డ్రైనేజీ నిర్మిస్తాం. పీఎం లంక వద్ద సముద్ర కోత నివారణకు రక్షణ గోడ నిర్మిస్తాం. బియ్యపుతిప్ప హార్బర్, వశిష్ట వంతెన నిర్మాణం పూర్తి చేస్తా. పేరుపాలెంను పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తా. ఈ ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో వెలు గులు నింపుతా. నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి నాయకర్ గుర్తు గ్లాస్‌పై నొక్కేనొక్కుడు జగన్ గుండెల్లో దిగాలి. ఎంపీ అభ్యర్థి వర్మ గుర్తు కమలంపై ఓటు వేయాలని కోరారు. కూటమి నుంచి జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నరసా పురం నుంచి ముదునూరి ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచారు. ఇక్కడ ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదు. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా నన్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసవర్మ మాట్లాడు తూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదు. బీజేపీ అమలు చేసిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి స్టిక్క ర్లు వేసుకుని మనుగడ సాగించిందని ఎద్దేవా చేశారు.


నరసాపురం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో ఎంపీ అభ్యర్థి వర్మ, ఎమ్మెల్యే అభ్యర్థి నాయకర్, సుబ్బారాయుడు, కొవ్వలి నాయుడు, పొత్తూరి రామరాజు తదితరులు

ఇచ్చారు. స్థానిక సంస్థల్లో జగన్‌రెడ్డి బీసీలకు రిజర్వేషన్ 27 శాతానికి తగ్గించాడు. మళ్లీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం. కులాల వారీగా కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సభ పూర్తయిన తర్వాత తర్వాత చంద్రబాబు పాలకొల్లులోని కల్యాణ మండపంలో రాత్రి బస చేశారు.


పాలకొల్లు సభలో ఎటు చూసినా జనమే జనం

రైతులను ఆదుకుంటాం

'గోదావరి జిల్లాల పేరు చెబితే అన్నదాతలు గుర్తుకు వస్తారు. దేశానికి అన్నం పెట్టిన చరిత్ర ఈ జిల్లాలది. కాని, జలగన్న అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. లంచాలు ఇచ్చి ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. పంటలకు నీరందక ఎండి పోతున్నాయి. వేలాది ఎకరాలు

ముదునూరి.. మహాముదురు

'నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అవినీతిలో మహాముదురు. అడ్డంగా దోచుకుని కోట్లు సంపాదించాడు. మెడికల్ కాలేజీ అంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా డు. పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి లంచాలు గుంజాడు. ఇసుకలో రూ.30 కోట్లకు పైనే దోచేశాడు. ఏటిగట్టుకు నాసి రకం పనులు చేసి కోట్లు కొల్లగొట్టాడు. ఇక్కడ లే అవుట్లు వేయాలంటే ముదునూరికే ముడుపులు చెల్లించాలి. మేం అధికారంలోకి రాగానే ఇలాంటి అవినీతి పరులను విడిచిపెట్టం. దోచుకున్నదంతా కక్కిస్తాం' అని

మరోసారి ఆశీర్వదించండి : నిమ్మల

'ప్రజలకు రాత్రింబవళ్లు ఏ కష్టం సమస్య ఎదురైనా పిలిస్తే వచ్చి సేవకునిగా పనిచేస్తున్నా. మరోసారి మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాల'ని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రజలను కోరారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి టిడ్కో గృహాలను అందరికీ ఉచితంగా అందిస్తామన్నారు. అసంపూర్తిగా నిలిచిన గౌడ శెట్టి బలిజ కల్యాణ మండపాలు, వంద పడకల ప్రభుత్వాసుపత్రి, ఎన్టీఆర్ కళా క్షేత్రం, ఉద్యాన వనం, షాదీ ఖానా వంటి ఎన్నో పనులను పూర్తి చేస్తానని సభలో హామీ



మనసున్న నాయకుడు నిమ్మల

ప్రజలకు సేవ చేయాలన్న మంచి మనసున్న నాయకుడు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు. ఆయనకు డబ్బు లేకున్నా రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యాడు. అయినా సంపాదించుకోలేదు. ప్రజల సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ భుజంపై సంచి వేసుకుని తిరుగుతుంటాడు. కరోనా సమయంలో ప్రాణాలు లెక్క చేయకుండా సైకిల్‌పై తిరిగి సేవ చేసిన రామానాయుడును వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ ఆవిర్భావం నుంచి కష్ట సమయాల్లోనూ పార్టీకి అండగా నిలిచిన గొప్ప నాయకుడు షరీఫ్. ఆయన సేవలను మరిచిపోనని చంద్రబాబు ప్రశంసించారు. కొవ్వలి నాయుడు అమెరికా ప్రయాణాన్ని నరసాపురం - భీమవరం ప్రయాణంగా మార్చేశాడు. పార్టీ కోసం ఈ రెండేళ్లలో అమెరికా నుంచి 30 సార్లుపైనే నరసాపురం వచ్చాడు. పొత్తులో టిక్కెట్ దక్కకపోయినా పార్టీకి కట్టుబడి నిలబడ్డాడు. అలాగే పొత్తూరి రామరాజు నిజాయితీగా పనిచేశాడు. అధికారంలోకి రాగానే వీరి సేవలను గుర్తిస్తామన్నారు.






పాలకొల్లు రోడ్ షోలో.. చంద్రబాబుకు హారతి ఇస్తున్న మహిళ.. నరసాపురంలో రోడ్ షోలో చంద్రబాబు అభివాదం.. తమ సమస్యలు పరిష్కరించాలని ముస్లింలు ఇచ్చిన వినతి పత్రాన్ని చదువుతున్న బాబు.. నరసాపురంలో ప్రత్యేక బాజాలతో స్వాగతం.. చంద్రబాబును సెల్ ఫోన్‌లలో వీడియో తీస్తున్న విద్యార్థినులు

వంతు సమయంలోనూ..
అందని సాగునీరు

నెర్రలు తీస్తున్న వరిచేలు.. అన్నదాతల కన్నీళ్లు

- పాలుపోసుకునే దశలో ఎండిపోతున్న వరిచేలు
- కాజ బ్రాంచ్ పంట కాల్వ కింద 450 ఎకరాలకు నీరందని వైనం


ఊటాడలో నెర్రలు తీసిన వరి చేనును చూపుతున్న రైతులు శ్రీనివాస్, సత్యనారాయణ

యలమంచిలి, ఏప్రిల్ 5: వంతులవారీ విధానంలో సాగునీరు సరఫరా జరుగుతున్న నేపథ్యంలో తమ కాల్వకు వంతు ఎప్పుడు వస్తుందా.. చేలకు నీరు పెట్టకుందామని ఎదురుచూసిన రైతులకు నిరాశే ఎదురయ్యింది. కాజ బ్రాంచ్ పంట కాల్వకు గురువారం సాయంత్రం నుంచి సాగునీటి వంతు మొదలైనా ఊటాడ, కాజ గ్రామాల పరిధిలోని వరిచేలకు సాగునీరు అంద డం లేదు. పాలు పోసుకునే దశలో ఉన్న వరిచేలు సాగునీరు అందక నెర్రలు తీస్తున్నాయి. ఊటాడ, కాజ గ్రామాల పరిధిలోని సుమారు 450 ఎకరాలకు కాజ బ్రాంచ్ పంట కాల్వ ద్వారా చుక్కనీరు అందకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. కాల్వ ద్వారా నీరు వస్తుందేమో.. చేలకు నీరు పెట్టు కుందామని రైతులు రేయింబవళ్లు పంట కాల్వ చుట్టూ తిరుగుతున్నారు. గురువారం సాయంత్రం నుంచి ఈ కాల్వకు సాగునీటి వంతు నడుస్తున్నా.. నీరు రాకపోవడంతో ఏం చేయాలో తెలియడం లేదని రైతులు వాపోతు న్నారు. పాలు పోసుకునే దశలోని చేలకు నీరందకపోతే తీవ్ర నష్టాల బారిన పడతామని ఆందోళన చెందుతున్నారు. పట్టించుకునే నాధుడే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆయకట్టులోని చేలకు ఒక్కతడి పెడితే సరిపోయే దశలో నీరు అందకపోవడంతో చేలు ఎండి పోతున్నాయి. ఎకరాకు సుమారు రూ.40 వేలు పెట్టుబడి పెట్టామని.. ఇదే పరిస్థితి సాగితే తాము తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇరిగేషన్ శాఖ సిబ్బంది వస్తున్నారు.. వెళుతున్నారు.. సమస్య పరిష్కారం కావడంలేదని రైతులు చెబుతున్నారు. గడచిన సార్వా పంట మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని.. అయినప్పటికీ తాము అప్పులు చేసి దాళ్వా పంటకు పెట్టుబడులు పెట్టామని, ఈ పరిస్థితుల్లో సాగునీరు అందకపోతే అప్పుల ఊబిలో కూరుకుపోతామని ఆందోళన చెందుతున్నారు. సుమారు నెల రోజుల క్రితం సార్వా పంట నష్ట పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పి సీఎం జగన్ బటన్ నొక్కారని.. ఇంతవరకూ ఏ రైతుకూ పరిహారం సొమ్ము అందిన దాఖలాలు లేవని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎండిపోతున్న తమ చేలకు సాగు నీరందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.


నీరు అడుగంటిన కాజ బ్రాంచ్ పంట కాల్వ

వంతు సమయంలోనూ పాట్లు..

వంతు సమయం మొదలై 24 గంటలు గడుస్తున్నా చేలకు చుక్క నీరు రావడం లేదు. చేలు నెర్రలు తీశాయి. వంతు సమయంలోనే నీరు అందని పరిస్థితి గతంలో ఎన్నడూ చూడలేదు. కౌలుకు 20 ఎకరాలు సాగు చేస్తున్నాను. ఇదే దుస్థితి కొనసాగితే తీవ్రంగా నష్టపోతాం. ప్రస్తుత దశలో చేలకు ఒక్క తడి అందితే గట్టెక్కుతాం.

- బొక్కా శ్రీనివాస్, రైతు, ఊటాడ

అప్పుల ఊబిలో కూరుకుపోతాం..

పదహారు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను. సాగునీరు అందక చేలు ఎండి పోతున్నాయి. సుమారు రూ.6.5 లక్షలు పెట్టుబడి పెట్టాను. చేలు బీటలు వారుతున్నా.. ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. ఇదే పరిస్థితి కొన సాగితే అప్పుల ఊబిలో కూరుకుపోతాం. అధికారులు స్పందించి తక్షణమే సాగునీరు అందించాలి.

- కవురు సత్యనారాయణ, రైతు, ఊటాడ

నిర్దేశించిన రేట్లను మించితే చర్యలు : కలెక్టర్

భీమవరం టౌన్, ఏప్రిల్ 5 : జిల్లాలోని అంబులెన్సు ఓనర్లు నిర్దేశించిన రేట్లకు మించి వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించి కిలో మీటర్ల వారీగా చార్జీల పట్టికను విడుదల చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తామని, ఏదైనా ఫిర్యాదు ఉంటే అందజేయవచ్చన్నారు. 85008 14033 లేదా 93904 11784, 91542 94686 నంబర్లకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. మారుతి ఓమిని ఎకో, బొలెరో, ట్రాక్స్ (తుఫాన్) వాహనాలకు 10 కిలోమీటర్ల పరిధిలో రూ.800, టెంపో ట్రావెలర్‌కు రూ.వెయ్యి, 11 నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో రూ.1,400, రూ.1600, 21 నుండి 30 కిలో మీటర్ల పరిధిలో రూ.1600, రూ1,800, 31 నుంచి 40 కిలోమీటర్ల పరిధిలో రూ 1,800, రూ.2,100, 41 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో రూ.2,300, రూ.2,600, 51 నుంచి 60 కిలో మీటర్ల పరిధిలో రూ.2,500, రూ2,800, 61 నుంచి 70 కిలోమీటర్ల పరిధిలో రూ.2,700, రూ.3 వేలు, 71 నుంచి 80 కిలోమీటర్ల పరిధిలో రూ2,900, రూ.3,700, 81 నుంచి 90 కిలోమీటర్ల పరిధిలో రూ.3,100, రూ3,400, 91నుంచి 100 కిలోమీటర్ల పరిధిలో రూ3,300, రూ.4 వేలు, 101 నుంచి 110 కిలోమీటర్ల పరిధిలో రూ.3,600, టెంపో ట్రావెలర్‌కు రూ.4,200 చార్జీకి మించి వసూలు చేయరాదన్నారు. భీమవరం టు విజయవాడ లేక రాజమండ్రి తీసుకెళ్లడానికి మారుతి ఓమిని ఎకో, బొలెరో, ట్రాక్స్ (తుఫాన్) వాహనాలకు రూ.4,500, రూ.8 వేలు, భీమవరం నుంచి గుంటూరు లేక కాకినాడ వెళ్లడానికి రూ.5వేలు, రూ.8 వేలు, భీమవరం నుంచి హైదరాబాద్ తీసుకెళ్లడానికి రూ.14 వేలు, టెంపో ట్రావెలర్‌కు రూ.20 వేలకు మించి ఎట్టి పరిస్థితుల్లో వసూలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి : కలెక్టర్

భీమవరం, ఏప్రిల్ 5 : జిల్లాలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో మెరుగైన పోలింగ్ శాతం సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఏడాదిగా ప్రజలను చైతన్య పరుస్తున్నట్టు తెలిపారు.


CELEBRATING 25 YEARS OF VIJETHA
సరికొత్త షాపింగ్
అనుభూతి ఇప్పుడు మన
తాడేపల్లిగూడెంలో
విజేత Fresh Healthy Living
శ్రీ స్వేర్ మాల్, హౌసింగ్ బోర్డ్ కాలని, శశి కాలేజ్ రోడ్, RTC కాంప్లెక్స్,
తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్ - 534101. ఫోన్: 9154363471
క్రోధి నామ సంవత్సరం మీ జీవితంలో
ఎన్నో విజయాలను పూయించాలని కోరుకుంటూ...
ఉగాది
శుభాకాంక్షలు
ప్రతి ₹999 కొనుగోలు పై విజేత ఆటా 1కేజీ ఉచితంగా పొందండి
ప్రతి కొనుగోలుపై MRP కంటే తక్కువ చెల్లించండి
క్యాబేజీ ఒక కేజీ విజేత ధర ₹19
కొబ్బరి కాయ ఒకటి విజేత ధర ₹24
టమోటా లోకల్ ఒక కేజీ విజేత ధర ₹25
ఉల్లిపాయ / బంగాళదుంప ఒక కేజీ విజేత ధర ₹26
క్యారెట్ ఒక కేజీ విజేత ధర ₹33
పుచ్చకాయ ఒక కేజీ విజేత ధర ₹19
దానిమ్మపండ్లు ఒక కేజీ విజేత ధర ₹189
VIJETHA WHOLE WHEAT ATTA 5KG MRP ₹ 420 Vijetha Offer BUY 1 GET 1 FREE
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO 400G BOX MRP ₹ 310/320 Vijetha Offer BUY 1 GET 1 FREE
RAAGA SUNFLOWER OIL 1LTR POUCH MRP ₹ 145 Vijetha Price ₹102 ONLY
PRIYA GOLD SUNFLOWER OIL 1LTR POUCH MRP ₹ 149 Vijetha Price ₹108 ONLY
DAAWAT SUPER BASMATI RICE 1KG MRP ₹ 220 Vijetha Price ₹159 ONLY
SAFFOLA OIL ACTIVE 1LT MRP ₹ 160 Vijetha Price ₹99 ONLY
HERITAGE 180ML TETRA (BUTTER MILK / MILK SHAKES / BADAM) MRP ₹ 20/40 Vijetha Offer BUY 1 GET 1 FREE
PEPSI 2.25LTR / MIRINDA 2.25 LTR MRP ₹ 100 Vijetha Price ₹66 ONLY
SLICE MANGO DRINK 1.75LT MRP ₹ 99 Vijetha Price ₹66 ONLY
THUMS UP PET 2.25LT MRP ₹ 100 Vijetha Offer ₹15 OFF ON MRP
B NATURAL JUICE 1LT (ENTIRE RANGE) MRP ₹ 140 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST DARK FANTASY CHOCO FILLS 300G / YUMFILLS WHOOPIE PIE 253G MRP ₹ 170 Vijetha Price ₹99 ONLY
BOOST REGULAR 750G POUCH MRP ₹ 449 Vijetha Offer ₹100 OFF ON MRP
BAMBINO SOAN PAPDI 200G MRP ₹ 90 Vijetha Offer BUY 1 GET 2 FREE
PARACHUTE COCONUT OIL 600ML MRP ₹ 253 Vijetha Price ₹199 ONLY
PONDS TALC DREAM FLOWER 400G MRP ₹ 370 Vijetha Price ₹210 ONLY
GARNIER SERUM MASK (SELECTED RANGE) MRP ₹ 99-150 Vijetha Offer BUY 1 GET 1 FREE
SANTOOR SOAP 125G*4PC SET MRP ₹ 199 Vijetha Offer ₹40 OFF ON MRP
VIM SOAP ANTI BAC WITH NEEM 200G*5PC SET MRP ₹ 130 Vijetha Offer ₹15 OFF ON MRP
SURF EXCEL MATIC LIQUID TOP / FRONT LOAD 3.2LTR POUCH MRP ₹ 685/765 Vijetha Offer ₹150 OFF ON MRP
SURF EXCEL SOAP 200G*4PC(800G) SET MRP ₹ 122 Vijetha Offer ₹25 OFF ON MRP
ఆఫర్‌లు 6 మరియు 7 ఏప్రిల్ 2024 వరకు మాత్రమే. మరిన్ని ఆఫర్‌ల కోసం మా స్టోర్‌ని సందర్శించండి
Scan for location
SINCE 1999
విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ . విశాఖపట్నం . గుంటూరు . విజయవాడ . కాకినాడ . రాజమహేంద్రవరం . తాడేపల్లిగూడెం
అడ్రస్: H0.5-4/6, బాలాజి టవర్స్, చందానగర్, హైదరాబాద్ - 500 050

విసన కర్రలతో ప్రత్యేక అలంకారం



భీమవరం టౌన్, ఏప్రిల్ 5 : మెంటేవారితోటలోని బాలా త్రిపుర సుందరీ అమ్మవారి ఆలయంలో శుక్ర వారం పురస్కరించుకుని అమ్మవారికి విసనకర్రలతో అలంకారం చేశారు. ఆలయ అర్చకుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంగినీడి వీర వెంకట నరసింహరావు, శాంతి లక్ష్మి దంపతుల కుమారుడు నాగవెంకట వీరాంజనేయపెద్దిరాజు సహకారంతో విసిన కర్రలతో అలంకారం చేసి భక్తులకు పంపిణీ చేశారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 5: చినతాడేపల్లిలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వలవల బాబ్జి, మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, సర్పంచ్ పోతుల అన్నవరం అమ్మవారికి పూజలు చేశారు.

లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

అత్తిలి, ఏప్రిల్ 5 : ఏకాదశి సందర్భంగా గుమ్మంపాడులోగల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన నిర్వాహకుడు పులవర్తి రవీంద్రఫణిగోపాల్, అర్చకుడు శ్రీహరి గోపాల్, గిరిజ, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. అన్నసమారాధన జరిగింది.

వేడుకగా విగ్రహాల ప్రతిష్ఠ

ఆచంట, ఏప్రిల్ 5: కరుగోరుమిల్లిలో తంగెళ్ళ శ్రీరామమూర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మిగణపతి, అభయాంజనేయస్వామి నూతన విగ్రహాల ప్రతిష్ఠ రెండు రోజులుగా వేడుకగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాదరాజు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు.

మరోసారి అవకాశం కల్పించండి..



గౌరగనమూడిలో మాట్లాడుతున్న శివరామరాజు

పాలకోడేరు, ఏప్రిల్ 5 : ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలు తనపై నమ్మకం ఉంచి మరోమారు అవకాశం కల్పించాలని స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. పెన్నాడ, గౌరగనమూడి, విస్సాకోడేరు గ్రామాలలో కలవపూడి శివ ఆటో ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ నియోజకవర్గంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. శివ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతో మందికి మేలు చేశానని ఆయన గుర్తు చేశారు. మన్నే మహంకాళీ వరప్రసాద్, వెంకటేశ్వర రావు, పద్మావతి, రవివర్మ, నరసింహరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఐ సంఘీభావం



భీమవరం అర్బన్, ఏప్రిల్ 5: ఇండియా కూటమి నేతృత్వంలో దేశం, రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లబోయిన రంగారావు అన్నారు. భీమవరం కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అంకెం సీతారంను సీపీఐ నాయకులు శుక్రవారం పార్టీ కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో దేశం వందేళ్ల వెనక్కు వెళ్లిందని, పదేళ్లలో దేశంలో అరాచక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.

చంద్రబాబు సభకు తరలిన టీడీపీ శ్రేణులు



ఉండిలో కార్ల ర్యాలీ

ఆకివీడు, ఏప్రిల్ 5: నర్సాపురంలో చంద్రబాబు సభకు ఆకివీడు నుంచి భారీగా శుక్రవారం తెలుగు తమ్ముళ్ళు, అక్కచెల్లెమ్మలు తరలి వెళ్ళారు. రానున్నది టీడీపీ కూటమి ప్రభుత్వం అన్నారు.

కాళ్ళ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరిలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులదే హవా కొనసాగుతుందని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, జనసేన ఉండి ఇన్‌చార్జి జుత్తిగ నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నర్సాపురం, పాలకొల్లులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహించే ప్రజాగళం బహిరంగ సభకు భారీ స్థాయిలో టీడీపీ శ్రేణులు తరలి వెళ్ళారు. కాళ్ళ మండలం సీసలి నుంచి తెలుగుదేశం - జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్లలో ర్యాలీగా తరలివెళ్ళారు.

గణపవరం: పాలకొల్లులో జరిగిన ప్రజాగళం సభకు గణపవరం మండలం నుంచి టీడీపీ నాయకులు తరలివెళ్ళారు. శుక్రవారం గణపవరం మండల టీడీపీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అద్దేపల్లి వాసురాజు, యాళ్ళ సుబ్బారావు, కూసంపూడి సురేంద్రకుమార్ రాజు, కాపారం చిన్న, కొప్పిశెట్టి ఏసుబాబు, ఇందుకూరి మారిరాజు, కానుమిల్లి చంటి, అల్లూరి బదిరి నారాయణ, తదితరులు వెళ్లారు.

ఉండి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నరసాపురం భారీ బహిరంగ సభకు ఉండి నుంచి పెద్దసంఖ్యలో తెలుగుతమ్ముళ్లు తరలివెళ్లారు. శుక్రవారం ఎమ్మెల్యే మంతెన రామరాజు ఆధ్వర్యంలో భారీ కార్ల ర్యాలీతో తరలివెళ్లారు. పసుపు జెండాలను కార్లకు కట్టుకుని వెళ్లారు. ఉండి, వెలివర్రు, చిలుకూరు, మహదేవపట్నం మీదుగా ఈభారీ కార్ల ర్యాలీ సాగింది.

పౌష్టికాహారం పంపిణీ

పాలకొల్లు టౌన్, ఏప్రిల్ 5: మానవత పాలకొల్లు శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధిత పిల్లలకు శుక్రవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈనెల మానవత కోశాధికారి మద్దాల వాసు ఆర్థిక సాయంతో కొత్తపేట అర్బన్ ఆరోగ్య కేంద్రంలో 30మంది హెచ్ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసినట్టు అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాసరావు తెలిపారు.

డాక్టర్ బిలాల్ ఇఫ్తార్ విందు

ఆకివీడు, ఏప్రిల్ 5: ఆకివీడు చిన్న మసీద్‌లో డాక్టర్ బిలాల్ నేతృత్వంలో శుక్రవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పీవీఎల్ నర్శింహరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

పాలకోడేరు, ఏప్రిల్ 5 : కొండేపూడి గ్రామంలో ఉండి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు శుక్రవారం నాడు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్యంరాజు, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య, పాలకోడేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



కామన చల్లయ్య (ఫైల్‌ఫోటో)

తాడేపల్లిగూడెం రూరల్, ఏప్రిల్ 5: తాడే పల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో వరిచేలో విద్యుత్తు షాకుతో రైతు మృతి చెందాడు. కొండ్రుప్రోలుకు చెందిన కామన చల్లయ్య (38) కౌలుకు చేస్తున్న వరిచేలో కోత మిషన్‌తో మాసూళ్లు చేస్తుం డగా విద్యుత్తు వైరు మిషన్‌కు తగిలి ఆ మిషన్ పక్కనే ఉన్న చల్లయ్యకు షాక్ కొట్టింది. వెంటనే స్థానిక రైతులు అతన్ని తాడే పల్లిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

చంద్రబాబుకు జననీరాజనం



పాలకొల్లు/పాలకొల్లు టౌన్, ఏప్రిల్ 5: పాలకొల్లులో శుక్రవారం రాత్రి జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో పాల్గొనేందుకు వచ్చిన చంద్రబాబుకు ఎమ్మెల్యే రామానాయుడు, పార్టీల శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు నిర్వహించిన రోడ్ షోకు అనూహ్య స్పందన కనిపించింది. నరసాపురం రోడ్డు మార్గాన పాలకొల్లు చేరుకున్న ఆయన టాప్ లేని వాహనంలో నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. చిన్నకార్ల స్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, బుధవారం వీధిసెంటర్, సుబ్బారాయుడు గుడిసెంటర్, యడ్లబజార్ సెంటర్, మున్సిపాలిటీ ఆఫీస్ సెంటర్, చిన్నగోపురం సెంటర్ మీదుగా సభాస్థలికి చేరుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు చంద్రబాబుపై పూలవర్షం కురిపించారు. చంద్రబాబు రోడ్ షోకు రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.









బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు భీమవరంలో జనసేన అభ్యర్థి అంజిబాబు, వేంపాడులో ఎమ్మెల్యే రామరాజు.. ఉమామహేశ్వరంలో జనసేన అభ్యర్థి బొలిశెట్టి, వలవల బాబ్జి.. మల్లిపూడిలో పితాని సత్యనారాయణ పూల మాలలు వేసిన దృశ్యం

బడుగుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

పెనుమంట్ర, ఏప్రిల్ 5 : మల్లిపూడిలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి టీడీపీ అభ్యర్థి పితాని సత్యనారాయణ పూలమాలవేసి నివాళి అర్పిచారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర పోరాట యోధుడు, కార్మిక, రక్షణ, రైల్వేల శాఖలకేంద్ర మంత్రిగా పనిచేశారని ఏ శాఖలో పనిచేసినా ఆ శాఖకు వన్నెతెచ్చారన్నారు. కార్యక్రమంలో ఆచంట నియోజవర్గ పరిశీలకుడు రుద్రరాజు వెంకటరామరాజు ఆచంట ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోడపాటి దుర్గాప్రసాద్ నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బీర నరసింహమూర్తి పాల్గొన్నారు.

పాలకొల్లు అర్బన్: మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ 117 జయంతి సందర్భంగా శుక్రవారం పలు సంఘాలు, పార్టీల నాయకులు గాంధీ బొమ్మల సెంటర్‌లో జగ్జీవన్‌రాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాసా థియేటర్ రోడ్డులో కరెంట్ ఆఫీస్ వద్ద వృద్ధులు, దివ్యాంగులు, పేదలకు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, నూతన వస్త్రాలు, 10కిలోల బియ్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి, గాంధీబొమ్మల సెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యడ్ల శివాజీ, నాయకులు కొలుకులూరి అర్జునరావు, రొఖ్ఖాల జెన్నీపాల్, వర్ధనపు కాసు, జి మోహనరావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్నేన రోజా రమణి, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అర్బన్: భీమవరం టీడీపీ బీజేపీ జనసేన పార్టీ ఉమ్మడి ఎన్నికల కార్యాలయంలో దళిత నాయకులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి పార్టీ అధికారంలోకి రాగానే జిల్లా కేంద్రం భీమవరం పట్టణంలో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

పాలకోడేరు: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు పాలకోడేరు గరువు పేటలో నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు, దళిత నాయకులు కె.మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు





పెనుగొండలో టీడీపీ నాయకులు.. గణపవరంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల నివాళులు

ఆచంట: తూర్పుపాలెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాదరాజు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కొడమంచిలిలో సర్పంచ్ సుంకర సీతారామ్, టీడీపీ నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులు అర్పించారు.

పెనుగొండ: పెనుగొండలో సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమావేల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నక్కా వేద వ్యాస శాస్త్రి, గెద్దాడ ప్రభాకరావు(చిన్న), కటికిరెడ్డి నానాజీ, తానేటి భాస్కర్ కుమార్ పాల్గొన్నారు.

కాళ్ళ: వేంపాడు గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, జనసేన పార్టీ ఉండి ఇన్‌చార్జీ జుత్తిగ నాగరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జీవీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, అభురుచి కాశీరాజు, వీరమల్లు వేణుగోపాల్, ఎమార్పీయస్ నాయకులు పాల్గొన్నారు.

పెంటపాడు: ఉమామహేశ్వరంలో బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి, జనసేన ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ విచ్చేసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కిలపర్తి వెంకట్రావు, పుల్లా బాబి, దాసరి అప్పన్న, గంధం సతీష్, పాతూరి రాంప్రసాద్‌చౌదరి, మద్దుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పెంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీడీవో బాలాజీ వెంకటరమణ పూల మాల వేసి నివాళులర్పించారు.

తాడేపల్లిగూడెం రూరల్: పడాలలో మంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పెదతాడేపల్లిలో దళితసేన జిల్లా అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్, జగన్నాథపురంలో జనసేన గ్రామ అధ్యక్షుడు గెడ్డం సాల్మన్‌రాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు పరిమి వీరభద్రరావు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

గణపవరం: చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ మధురాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

భీమవరం క్రైం: రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ధన్యజీవి అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రమణ అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్‌లో జగ్జీవన్‌రామ్ శిలాఫలకం వద్ద జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. జంక్షన్ రైల్వే స్టేషన్ ఎస్ఎం చక్రవర్తి, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, న్యాయవాది ఉండపల్లి రమేష్‌నాయుడు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఎస్‌కే ఛాన్ బాషా, గంటా సుందర్‌కుమార్, ఎండి సరోజని పాల్గొన్నారు.

భీమవరం టౌన్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం బీజేపీ నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ పూలమాల వేసి నివాళులు అర్పించారు పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, ప్రధాన కార్యదర్శి కోమటి రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవీ రాఘవులు మచిలీపట్నం పార్లమెంట్ ఇన్‌చార్జి ఉన్న మట్ల కపర్ది పాల్గొన్నారు.

తణుకు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని కూటమి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. టీడీపీ నాయకులు కలగర వెంకటకృష్ణ, బసవరామకృష్ణ, అబ్బదాసరి లాజర్, చదలవాడ నాని, గుబ్బల శ్రీనివాసు, తమరాపు రమణమ్మ, తాతపూడి మారుతీరావు, ఒమ్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బీవీ రమణ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.

మహనీయుడు జగ్జీవన్‌రామ్



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం టౌన్, ఏప్రిల్ 5 : బడుగు బలహీన వర్గాల సంక్షేమం, కార్మికుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్య, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన ఉద్యమాలు నడిపిన గొప్పనాయకులుగా బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపో యారని తెలిపారు. 1908లో జన్మించిన ఆయన మహాత్మా గాంధీతో కలిసి క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొన్నారన్నారు.

భీమవరం క్రైం: నేటి తరానికి డా.బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయుడని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిస్వార్థ పోరాటాలతో ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా అదనపు ఎస్పీ (ఎస్బీ) ఏటీవీ రవికుమార్ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం జిల్లా పోలీస్‌కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.



పోలీసు కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ (ఎస్బీ) ఏటీవీ రవికుమార్ నివాళి

నామినేషన్ల సందేహాలపై హెల్ప్‌డెస్క్



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి స్వామి నాయుడు

ఆచంట, ఏప్రిల్ 5: సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం సమీ పిస్తున్న నేపథ్యంలో నామినేషన్‌లు, అఫిడవిట్ నమూనా పత్రాలు అందుబాటులో ఉంచామని ఆచంట నియోజకవర్గ ఎన్నికల అధికారి వి.స్వామి నాయుడు తెలి పారు. శుక్రవారం ఆచంట ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న దృష్ట్యా ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను అనుసరి ంచి సరైన విధానంలో నామినేషన్‌లు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్‌లు ఫోరం 26 అఫిడవిట్ తదితరఅంశాలు పై సందేహాలు నివృత్తి చేయడం కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. సువిధ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నామినేషన్‌లు దాఖలు చేసుకోవచ్చునన్నారు. సిద్దాంతం వద్ద చెక్ పోస్టు పెట్టామని ఇప్పటి వరకు రూ.6,58,890 నగదు సీజ్ చేశామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 127 బైండోవర్స్ చేయడమైందన్నారు. ఈసమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐపీశెట్టి పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

భీమవరం టౌన్, ఏప్రిల్ 5 : పట్టణంలోని 7,26వ వార్డులకు చెందిన వైసీపీ నాయకులు గనిశెట్టి సీతారామయ్య, రమేష్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది శుక్రవారంనాడు జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, అభ్యర్థి పులపర్తి రామాంజనేయుల సమక్షంలో జనసేనపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్ర శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి, పత్తి హరి, మాజీ కౌన్సిలర్ మాగాపూ ప్రసాద్, వానపల్లి సూరిబాబు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్: అవినీతి పాలన అంతమొందించాలంటే కూటమిని గెలిపించాలని నియోజకవర్గ జనసేన కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 33వ వార్డులో వైసీపీ నాయకుడు అంబటి కృష్ణ, ముత్యాలాంబపురం నుంచి వైసీపీ నాయకుడు సత్తి రాధాకృష్ణ తమ అనుచరులతో బొలిశెట్టి శ్రీనివాస్, తోట గోపి సమక్షంలో జనసేన లో చేరారు. బొలిశెట్టి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఓటు వేయండి



మాట్లాడుతున్న ఎస్ఐ నాళం శ్రీనివాసరావు

పాలకోడేరు, ఏప్రిల్ 5 : రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా శాంతి భద్రతలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు అన్నారు. పాలకోడేరు శివారు గరువు ప్రాంతంలో శుక్రవారం ఎన్నికల ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని పోలీస్, రెవెన్యూ సిబ్బంది నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎవ్వరూ కూడా అధైర్యపడవల్సిన అవసరం లేదన్నారు.

కూటమి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



పాలకొల్లులో హెలీకాప్టర్ దిగిన బాబుకు స్వాగతం పలుకుతున్న వలవల బాబ్జి, రాజ్యలక్ష్మి

తాడేపల్లిగూడెం అర్బన్, ఏప్రిల్ 5: తాడేపల్లిగూడెంలో కూటమి అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సూచించినట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వలవల తెలిపారు. పాలకొల్లు సభకు విచ్చేసిన చంద్రబాబును హెలీప్యాడ్ వద్దకు వెళ్ళి బాబ్జి మర్యాదపూర్వకంగా ఆహ్వానించినట్టు తెలిపారు.


జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయం



విజయ చిహ్నం చూపుతున్న ఆరిమిల్లి సతీమణి కృష్ణ తులసి, పార్టీ మహిళలు

తణుకు, ఏప్రిల్ 5: జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని తణుకు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి అన్నారు. శుక్రవారం సజ్జాపురంలోని 27, 29 వార్డుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బసవ రామకృష్ణ, గండి రామకృష్ణ, కొప్పాలి ఇందిరాదేవి, కొమ్మిరెడ్డి రమాదేవి, తమరాపు రమణమ్మ, కాకిలేటి సత్యవాణి, తణుకు రేవతి, బి. సుబ్బారావు, కొమ్మిరెడ్డి ప్రభాకర్ పాల్గొన్నారు.

టీడీపీ కూటమితోనే సామాజిక న్యాయం: సుష్మ



ధర్మాపురం అగ్రహారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మె ల్యే రామరాజు సతీమణి సుష్మ

ఆకివీడు, ఏప్రిల్ 5: టీడీపీ కూటమితోనే దళిత, బీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మంతెన రామరాజు సతీమణి సుష్మ అన్నారు. శుక్రవారం ధర్మాపురం అగ్రహారంలో ఆమె ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో అరాచకాలకు, అవినీతికి చిరునామాగా మారిందన్నారు. కేంద్రం ఏటా విడుదల చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిధులను దారి మళ్ళించి వారు ఆర్థికంగా ఎదగకుండా అడ్డుకున్న వ్యక్తి జగన్ అన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

అత్తిలి, ఏప్రిల్ 5 : అత్తిలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాజమండ్రి గౌతమి నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఆపరేషన్ అవసరమైన వారికి రాజమండ్రిలో ఉచితంగా చేస్తారని అత్తిలి మండల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పమ్మి గోపాలకృష్ణమూర్తి తెలిపారు.

మానసిక దివ్యాంగులకు ఉపకరణాల శిబిరం

పాలకొల్లు అర్బన్, ఏప్రిల్ 5: పాలకొల్లు, మొగల్తూరు, నరసాపురం, పోడూరు, యలమంచిలి మండలాలకు చెంది న మానసిక దివ్యాంగులకు అవసరమైన పరికరాలను అందించడానికి గానూ శుక్రవా రం వైద్య నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. బీఆర్ఎంవీఎం హైస్కూల్లో సమగ్రశిక్ష, జిల్లా అధికారి శ్యాం సుందర్ పాల్గొని మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అవసరమైన పరిక రాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈవోలు జి.వీరా స్వామి (1), ఎంఎన్‌వీజీఎస్ శర్మ (2), సెక్టోరల్ అధికారి సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ఉదయకుమార్, జనార్దన్, ఇన్‌చార్జి హెచ్ఎం ఎంఎస్ఎన్ రాజు, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకర్, షేక్ పీర్ సాహెబ్, కళ్యాణ్, ఉమాశంకరరావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదుపై అవగాహన ఉండాలి

భీమవరం, ఏప్రిల్ 5 : ఈనెల 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవాల కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వసతి గృహాల ఇంజనీరింగ్ విద్యార్థులతో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యక్రమం అనంతరం కొంతసేపు ముచ్చటించారు. వారు చదువుతున్న వివరాలు, వయసు వివరాలు పేరుపేరునా అడిగి తెలుసుకున్నారు. మీకు ఓటు ఉందా, ఎంతమందికి ఓటు ఉంది, మీ ఓటు ఎక్కడ ఉందో ఎలా తెలుసుకుంటారు అనే విషయాలపై ఆరా తీశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవడంతో పాటు, తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీ ఓట్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవడం వలన మీతో పాటు మీ తల్లిదండ్రుల ఓట్లను కూడా మీరు చూసి వారికి చెప్పడానికి వీలవుతుందని తెలిపారు. ఆన్‌లైన్, ఓటర్ హెల్ప్‌లైన్ ద్వారా ఓటును నమోదు చేసుకోవడం, తెలుసుకోవడం సులువైన విధానం అని ప్రతి ఒక్కరు వారి ఓటు ఏ పోలింగ్ స్టేష న్ పరిధిలో ఉందో ముందుగానే చూసుకోవాలని తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పెంటపాడు, ఏప్రిల్ 5: ఎన్నికల విధుల్లో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో, ఎన్నికల అధికారి చెన్నయ్య అన్నారు. శుక్రవారం పెంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో మాట్లాడుతూ కదల్లేని స్థితిలో ఉన్న వారి వివరాలను అధికారులకు అందజేయాలని ప్రత్యేక సిబ్బంది వారి ఇంటి వద్దకే వెళ్లి ఓటు వేయించే అవకాశం ఉంటుందన్నారు. తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీవో బాలాజీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ నేటితో ఆఖరు

ఆచంట, ఏప్రిల్ 5: మండలంలో పింఛన్‌లు పంపిణీ శుక్రవారం నాటికి 93 శాతం అందించామని ఎంపీడీవో నరసింహాచార్యులు తెలిపారు. శనివారం పింఛన్‌లు తీసుకోవడానికి ఆఖరు తేదీ అని తెలిపారు.